17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
19 మంగళవారం, మార్చి 2024 పేజీలు: 08

# ప్రియుడి కోసం... కన్న తండ్రిని కడతేర్చిన కసాయి కూతురు...



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలం, సెంట్రల్ స్కూల్ పంచాయతీ, పెద్దమొరవపల్లికి చెందిన దయ్యాల రాజారెడ్డి(55) అను అతనిని తుమ్మనంగుంట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న తన కోళ్ళ షెడ్డులో నిద్రపోతూ ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు అతనిని చంపివేసినారని నమోదు చేసిన కేసును ములకలచెరువు పోలీస్ లు ఎట్టికేలకు కేసును ఛేదించారు... కేసును వివిధ కోణాలలో టెక్నికల్ టీం సహాయంతో దర్యాప్తు చేయగా చనిపోయిన దయ్యాల రాజారెడ్డి పెద్ద కుమార్తె అయిన బ్రాహ్మిణి (24)మరియు తంబళ్లపల్లె మండలం, గుండ్లపల్లి పంచాయతి, అనగలవారిపల్లికి చెందిన రామిశెట్టి మల్లికార్జున కుమారుడు అరుణ్ కుమార్ (27)ఆమె ప్రియుడుతో కలిసి ప్లాన్ చేసి చంపినట్టు దర్యాప్తులో తెలిసినది. వివరాలలోకి వెళితే.. ఈ నెల 12 వ తేదీ రాత్రి సుమారు 1.00 గంటల నుండి 3.00 గంటల మధ్యలోబ్రాహ్మిణి మరియు అరుణ్ కుమార్ లు గత కొంత కాలంగా అక్రమ సంబందాన్ని కొనసాగిస్తూ ఉండి, బ్రాహ్మిణి తన ఇంటిలోని బంగారాన్ని ఎవరికి తెలియకుండా అమ్మివేసి, వచ్చిన డబ్బులను తన ప్రియుడైన అరుణ్ కుమార్ కు ఇచ్చిన విషయం బ్రాహ్మిణి వాళ్ళ నాన్న హత్యా చేయబడిన దయ్యాల

మిగతా 2 లో

## పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

### అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావుతో కలిసి రాయచోటి పట్టణం మార్కెట్ యార్డు నందు, పీలేరు మండల పరిధిలోని ఎస్ జి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు త్రాగునీరు, నీటి వసతితో మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ పరికరాలు ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ర్యాంపు తప్పనిసరిగా ఉండాలన్నారు. తాసిల్దార్లు, ఈఆర్ఓలు, జిల్లా అధికారులు పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించి కనీస వసతులు లేని స్కూల్స్, కాలేజీల వివరాలు గుర్తించి అక్కడ అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఆ పోలింగ్ కేంద్రం నెంబరు పెయింటింగ్ చేయించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలలో అక్కడ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గొంతెండుతోంది

## పట్టించుకునేది ఎవరు?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:**

అది మారుమూల ఎస్టీ కాలనీ, పేరేమో వైయస్సార్ ఎస్టీ కాలనీ. మరి వైయస్సార్ పేరు పెట్టుకుంటే సంక్షేమ పథకాలు ఆ కాలనీ వాసులకు అందు తున్నాయి అను కుంటున్నారా అలాంటి దేమీ లేదు. అసలు ఇక్కడ నివసించే 55 కుటుం బాల లోని దాదాపు 200 మంది ఎస్టీల గొంతు తడవాలంటే పక్క పొలాల లోనీ బోర్లే గతి. వీరికి ఆధార్

మిగతా 5 లో




### నీటి కోసం పక్క పొలాలే దిక్కు



వైయస్సార్ ఎస్ టి కాలనీలో ఎప్పుడో 15 ఏళ్ల క్రితం వేసిన బోరు మాత్రమే నేటికీ పనిచేస్తుంది. పేరుకు పని చేస్తుందని చెప్పడమే కానీ కనీస నీతి వసతులు కూడా కల్పించ లేకపోతుంది . మరి ఈ కాలనీవాసుల గొంతు తడవాలంటే పక్కనే ఉన్న పొలాలకు వెళ్లి యజమానుల అనుమతితో అక్కడ వేసే మోటర్ల ద్వారా నీటిని తెచ్చుకొని గొంతు తడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఏళ్ల తరబడి ఇక్కడే జీవనం సాగిస్తూ ప్రభుత్వం ఏమైనా తమకు శాశ్వత పరిష్కారం కల్పిస్తుందేమోనని పోరాటం చేస్తూ నాయకులు, అధికారుల హామీలతోనే తాత్కాలికంగా సంతోషపడుతూ ఈ కాలనీవాసులు నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి అనేక సంవత్సరాలుగా హామీలిస్తు ఎస్టీలను పట్టించుకోని నాయకులారా ఇప్పటికైనా ఈ కాలనీ పై దృష్టి సారించి ఎన్నికల సమయం లోనైనా వారి బాధలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

### చిన్నారులకు బడి ఎక్కడ?



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం మరి వైయస్సార్ ఎస్టీ కాలనీలో ఉన్న దాదాపు 40 మంది పిల్లలకు బడి లేని విషయం తెలుసుకోలేకపోవడం బాధాకరం. ఇక్కడి పిల్లలు అంగన్వాడికి వెళ్లా లంటే దాదాపు పది కిలోమీటర్లు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కేవలం అంగన్వాడీలో నమోదు చేసుకుని అక్కడి ఇచ్చే పదార్థాలను తెచ్చుకోవడం తప్ప వారు ఏనాడు బడికి వెళ్లే పరిస్థితి లేదని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే ఒక సబ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తే పిల్లలు విద్యా బుద్ధులు నేర్చుకుంటారని, కావున అధికారులు స్పందించి పిల్లలకు అనువైన ప్రదేశం లో పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అదును చూసుకో కబ్జా చేసుకో



- పుల్లంపేట మండలంలో జోరుగా కబ్జాలు
- ఆదివారం అయితే ప్రభుత్వ భూములు చదునే
- తాహాసిల్దార్ ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

పుల్లంపేట, మేజర్ న్యూస్: పుల్లంపేట మండలంలో కొంతమంది కబ్జాదారులు ఎన్నికల వేళ అధికారులు ఎన్నికల హడావిడిలో ఉంటారని అదును చూసుకొని కబ్జా చేసుకుంటున్నారు. ఆదివారం నాడు కేతరాజు పల్లి రెవిన్యూ విలేజ్ లో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిని రాత్రి కబ్జా చేసి కంచవేసేందుకు ప్రయత్నించారని సదరు గ్రామస్తులు తాహాసిల్దార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ

మిగతా 2 లో



## రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ఒకేసారి 2 చెవులకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ

### తిరుమల హాస్పిటల్స్ ఛైర్మన్ డా.పి.సురేంద్ర బాబు..



2 లో

మొదటి పేజీ తరువాయి

# అదును చూసుకో కబ్జా చేసుకో

ఆదివారం అయితే చాలు కబ్జాదారులు ప్రభుత్వ భూములు పై పడుతున్నారని, ఎన్నికలవేళ అధికారులు అందరూ బిజీగా ఉంటారని, కబ్జా చేసిన పట్టించుకోరని రాత్రులకు రాత్రులే చదును చేసి కంచెలు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇటీవల అసైన్మెంట్లో పేదల కోసం పెట్టిన భూములను కూడా కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు సిద్ధమయ్యారని, ఇందుకు కొందరు వ్యక్తులు సహకరిస్తున్నారని, అధికారులు కూడా ఇలాంటి వాటిపై గట్టి చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. ఆదివారం అయితే చాలు కబ్జాదారులు రెచ్చిపోతున్నారని, ఇప్పటికే మండలంలో వందలాది ఎకరాలు కబ్జాకు గురై ప్రభుత్వం చేతుల నుండి కబ్జాదారుల చేతులకు మారిపోయాయని, ఇప్పటికైనా గ్రామస్థాయిలో పనిచేసే అధికారులు కబ్జాలను అరికట్టి ప్రభుత్వ భూమి కాపాడాలని, ముఖ్యంగా పక్క మండలాలలోని వ్యక్తులు కూడా పుల్లం పేట మండలంలో కబ్జాలకు పాల్పడుతున్న కొందరు అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం దారుణమని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ కబ్జాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, కబ్జా కు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, వెంటనే కబ్జా కు ప్రయత్నం చేస్తున్న భూమి నీ పరిశీలించి గట్టి చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.



# మేము సిద్ధం, మా బూతు సిద్ధం!

బద్వేలు మేజర్ న్యూస్: స్థానిక బద్వేల్ పట్టణంలోని నాగభూషణం డిగ్రీ కళాశాలలో సోమవారం బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని బద్వేల్ మున్సిపాలిటీకి సంబంధించి 25 బూతులకు కలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన మేము సిద్ధం మా బూతు సిద్ధం బూత్ కోర్ కమిటీ సభ్యులు యొక్క పాత్ర బాధ్యతలు దిశ నిర్దేశం ఇచ్చేందుకు మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి హాజరయ్యి ప్రసంగించారు ఈ సందర్భంగా ఎన్నికలలో ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు తెలియజేసే కరపత్రాలు వగైరా కిట్లను బూత్ కన్వీనర్లకు అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమల రాజగోపాల్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు.బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందరరామిరెడ్డి.మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి.మున్సిపల్ వైస్ చైర్మన్ లు ఎర్ర గొల్ల గోపాలస్వామి.సాయి కృష్ణ.మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి.స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ కేశవరెడ్డి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుత్తా శ్రీరాములు.బూత్ కన్వీనర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ఒకేసారి 2 చెవులకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ

**తిరుమల హాస్పిటల్స్ చైర్మన్ డా.పి.సురేంద్ర బాబు..**

కడప మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా కడప నగరంలోని తిరుమల హాస్పిటల్ లో ఒకేరోజు ఒకేసారి ఎస్ అబ్దుల్ హబీబ్ (3) అనే చిన్నారి కి 2 చెవులకు ఒకేసారి బైనరల్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు, ఇలా చేయడం రాష్ట్రంలోనే మొట్టమొదటి సారి అని చెప్పవచ్చు సోమవారం నగరంలోని తిరుమల హాస్పిటల్స్ లో డాక్టర్ సురేంద్రబాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టుకతోనే చెవిటి,మూగ చిన్నారికి తిరుమల హాస్పిటల్స్ లో ఒకేసారి రెండు చెవులకు నిర్వహించిన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. సాధారణంగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ పిల్లలకు 3 సంవత్సరాల లోపు వయసు ఉంటే ముందుగా ఒక చెవికి చేయడం జరుగుతుందన్నారు. తదుపరి కొంతకాలం వ్యవధి తీసుకొని రెండవ చెవికి సర్జరీ చేయడం జరుగుతుందన్నారు, ఇలా చేయడాన్ని సీక్వెన్షియల్ బైనరల్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ అంటారని తెలిపారు, రాష్ట్రంలోనే ఇలా చేయడం తొలిసారి అని చెప్పారు. ఇలా చేయడం వల్ల అనేక వ్యయ ప్రయాసలు తగ్గడంతో పాటు సమయం కలిసి వస్తుందని అన్నారు. పుల్లంపేట కు చెందిన ఎస్. అబ్దుల్ వహాబ్ , రేష్మా ల కుమారుడైన అబ్దుల్ హబీబ్ కు 5 గంటలపాటు శ్రమించి అనస్తీషియాలో ఉంచి విజయవంతంగా సర్జరీ చేశామన్నారు. మత్తు ఇవ్వడంలో అనస్తీషియా స్పెషలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర సహకరించారని తెలిపారు. అలాగే రామాపురం మండలం సరస్వతి పేట హరిజనవాడకు చెందిన రెడ్డయ్య,నిర్మల కుమార్తె ప్రవల్లిక ( 4) కు ఒక చెవికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని జయప్రదంగా చేసినట్లు చెప్పారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఇరువురి చిన్నారులకు ఉచితంగా ఈ సర్జరీలను నిర్వహించమన్నారు. రాయలసీమలోనే కడప తిరుమల హాస్పిటల్ లో ఈ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం వారిద్దరు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, త్వరలోనే ఇతర పిల్లల మాదిరి మాట్లాడడం, వినడం చేస్తారని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలు సంవత్సరం దాటాక మాట్లాడకపోవడం, మనం మాట్లాడితే వినపడకుండా ఉన్నట్లయితే వెంటనే ఈ.ఎన్.టి వైద్యుల్ని సంప్రదించాలని సూచించారు. తిరుమల హాస్పిటల్స్ లో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీకి అవసరమైన అన్ని వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని రాయలసీమ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ప్రవల్లిక, అబ్దుల్ హబీబ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తాము ఎన్నో చోట్ల తిరిగినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని తెలిపారు. డాక్టర్ సురేంద్రబాబు ఎంతో ఓపికగా తమ పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని ఉచితంగా నిర్వహించారని అందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు..

మొదటి పేజీ తరువాయి

## ప్రియుడి కోసం... కన్న తండ్రిని కడతేర్చిన కసాయి కూతురు...



రాజరెడ్డికి తెలియదంతో బ్రాహ్మిణిని ఈ విషయాలు అన్ని అడిగి నిలదీసి, బ్రాహ్మిణిని మందలించి ఇంట్లో నగలన్నీ తెచ్చి ఎక్కడ న్యాయో తెచ్చి పెట్టకపోతే నీ సంగతి చూస్తానని, ఆ అరుణ్ గాన్ని వదలను అని బెదిరించి నందున, వారు ముందులాగా కలిసి ఉండలేరని, వాళ్ళు కలవడానికి బ్రాహ్మిణి నాన్న దయ్యాల రాజరెడ్డి ప్రధాన అడ్డంకి అవుతాదని అతన్ని చంపేస్తే వారి అక్రమ సంబంధం కొనసాగించుటకు ఇక ఎవరూ అడ్డం వుండరని ఇద్దరు ప్లాన్ ప్రకారం బ్రాహ్మిణి తన భర్త బాలాజిని కోళ్ళ షెడ్డు నుండి పెద్దమొరవపల్లికి తీసుకొని పోయి, అరుణ్ కుమార్ కు ఫోన్ చేసి కోళ్ళ షెడ్డులో నాన్న ఒక్కడే మంచంపై నిద్రపోతున్నాడని ఎవ్వరులేరని, అక్కడే గడ్డపార పెట్టినానని దానితో చంపమని చెప్పగా, ముందే చెట్ల చాటున ఉన్న అరుణ్ కుమార్ అదే అదునుగా భావించి, గడ్డపార తీసుకొని నిద్ర పోతున్న రాజరెడ్డి తలపై కొట్టి అతన్ని చంపి, చంపివేసిన విషయాన్నీ బ్రాహ్మిణికి ఫోన్ చేసి చెప్పి అక్కడ నుండి వెళ్ళిపోయాడు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నిందితుడు అరుణ్ కుమార్ బత్తలాపురం రైల్వే బ్రిడ్జి వద్ద ఉన్నట్లు సమాచారం అందడంతో శిక్షణ డిఎస్పి ప్రశాంత్ సిబ్బందితో వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేయగా, అతను నేరాన్ని అంగీకరించాడు.చంపడానికి వాడిన గడ్డపారను స్వాదీనం చేసుకొని,తరువాత బ్రాహ్మిణిని కూడా పెద్దమొరవపల్లి ఆమె ఇంటి వద్ద అరెస్ట్ చేయగా ఆమె కూడా నేరాన్ని అంగీకరించడంతో నిందితులు ఇద్దరుని హత్యా నేరం కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు శిక్షణ డిఎస్పి ప్రశాంత్ తెలిపారు...




## ములకలచెరువులో టెన్త్ పరీక్షలకు 803 మంది హాజరు...

ములకలచెరువు మేజర్ న్యూస్:ములకలచెరువు మండలంలోని నాలుగు సెంటర్ లలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 840 మంది విద్యార్థులకు గాను 803 మంది పరీక్ష కు గైరు హాజరు అయ్యారు అని నాలుగు సెంటర్ లలో కూడా అధికారులు సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశారని మండల విద్యాశాఖధికారి వెంకటరమణ తెలిపారు.టెన్త్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు తో పాటు విద్యార్థులకు బెంచీల సౌకర్యం, తాగునీరు, వైద్య సిబ్బందిని సైతం అందు బాటులో ఉంచామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సవ్యంగా టెన్త్ క్లాస్ పరీక్షలు జరిగినట్లు ఆయన తెలిపారు.

తంబళ్లపల్లె ....

## టెన్త్ పరీక్షలకు 261 మంది హాజరు...

తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం 2 కేంద్రాలలో జరిగిన టెన్త్ పరీక్షలకు 273 మంది విద్యార్థులకు గాను 261 మంది విద్యార్థులు హాజరై 12 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ త్యాగరాజు విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్లో 162 మంది విద్యార్థులకు 151 మంది హాజరై 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జడ్పీ హైస్కూల్లో 111 మంది విద్యార్థులకు గాను 110 మంది హాజరై ఒక్కరు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

## పారిశుద్ధ్య పై ప్రత్యేక చొరవ చూపండి.. ఎంపీడీవో వెంకటరమణయ్య

పెద్దమండ్యం, మేజర్‌న్యూస్: పెద్దమండ్యం మండలంలోని అన్ని గ్రామాలలో వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందిగా మరియు పారిశుద్ధ్య పై చొరవ చూపాలని ఎంపీడీ వెంకట రమణయ్య పేర్కొన్నారు, సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, మహిళా పోలీసులు మండల స్థాయి అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ ఓ ఆర్ డి శ్రీధర్ రావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఆములో ఉన్నందున గ్రామాల్లో రాజకీయ పార్టీ బ్యానర్లు గాని స్టిక్కర్లు నుతొలగించాలని ఆయన పేర్కొన్నారు, అధికారులు పార్టీలపరంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన పేర్కొన్నారు వేసవికాలంలో తాగునీటి నివారణ కు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆర్ డబ్ల్యు ఎస్ జె ఈ హరి ప్రసాద్ తెలిపారు,ఈ కార్య క్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర పంచాయతీ కార్యదర్శులు జనార్దన్, శైలజ, సోమశేఖర్,రెడ్డి ప్రసాద్ , ఖాదర్ బాషా, లక్ష్మీ ప్రసన్న ఓబులమ్మ ,బాలాజీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సందీప్ పవన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, అనిల్, బాలాజీ నాయక్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు. ఎంపీడీవో



కలసపాడు మేజర్ న్యూస్ :కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో అన్ని గ్రామాలలో ఎన్నికల నియమావళి ప్రకారం ఎక్కడైనా పోస్టర్లు ,అభ్యర్థుల పేర్లు, ఫ్లెక్సీలు, ఇరు పార్టీల గుర్తులు ఉన్నట్ల యితే, వాటిని తొలగించాలని అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రస్తుత అధికార పార్టీ నాయకుల ఫోటోలు ఎక్కడైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే తొలగించాలని ఎంపీడీవో కోటేశ్వరరావు తెలిపారు. సచివాలయ పరిధిలో ఉన్న ఉద్యోగులు మరియు వాలంటీర్లు, ఎక్కడైనా ప్రచారాలు చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ప్రశాంతంగా ఉండేటట్టు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ నాగ మురళి



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం గంగాయి పల్లెలో ఎస్ ఐ నాగ మురళి మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల సందర్భంగా రానున్న ఎన్నికల దృష్ట్యాఎక్కడ అవాంఛనీయ సంఘటనలు ఘర్షణలు గుంపుల గా ఒక చోటు చేరుకుని ఇతరులకు ఇబ్బంది కలిగించి గ్రామ ప్రజలకు ఆటంకాలు సృష్టించిన గుంపులు కూడి ఘర్షణలకు పాల్పడిన , మాదక ద్రవ్యాల వంటి వాటికి దూరంగా ఉండాలని ఎవరి ద్వారా ఎలాంటి సంఘటనలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమురళి హెచ్చరించారు. రానున్న ఎన్నికల స్థితిగతులపై ప్రజలను చైతన్య వంతులయ్యే విధంగా ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున పోలీస్ సిబ్బంది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎన్నికలు సజావుగా నిర్వహిద్దాం... ఎన్నికల అధికారి కె.కౌసర బాను



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : రాబోవు ఎన్నికలు సజావుగా నిర్వహిద్దాం అని ఎన్నికల అధికారి కె.కౌసర బాను పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాల యంలో సోమవారం ఎన్నికల అధికారిణి కె. కౌసరబాను, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ ప్రత్యూష, తహసీల్దార్ విద్యాసాగర్, కమీషనర్ రఘునాథ రెడ్డి, డీఎస్పీ మురళీధర్ లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జరగబోవు అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కొత్తగా ఓటర్లు నమోదుకు ఫారం-6 వినియోగించి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంధర్భంగా సీ-విజన్ ద్వారా ఎవరయిన ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు అన్ని పార్టీల సహకారం కావాలన్నారు.

# గన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసుకోవాలి

## -వైఎస్ఆర్సిపి పరిశీలకులు మరియు ప్రభుత్వ సలహాదారులు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ యువ నాయకులు ఆదిత్యరెడ్డి , నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి , పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి ,వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపు కోసం జగన్మోహన్ రెడ్డి ని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఉద్దేశంతో ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దాసరి సుధ, ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి ని గెలిపించాల్సిందిగా ఇంటింటికి తిరిగి ప్రజలను అభ్యర్థించారు .ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అందించాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో విద్య వైద్యానికి అధిక ప్రాముఖ్యతను ఇచ్చారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలన్నీ ప్రజల గడప వద్దకే సచివాలయ వ్యవస్థ, మరియు వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించడం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా మరోసారి ఎగరాలని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి .భాష, రాజశేఖర్, మండల జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, పులివీడు సర్పంచ్ రఘునాథ్ రెడ్డి , మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజీవ్ భాష, సందీప్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి, మస్తాన , బూత్ కన్వీనర్లు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగళం సభ విజయవంతంతో వైకాపాలో మొదలైన వణుకు

## - ఏపీ సమగ్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం - మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా

మదనపల్లె,మేజర్ న్యూస్ : టిడిపి-జనసేన -బిజెపిల ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం సభ లక్షల మంది స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారని,దీంతో వైకాపా నాయకుల్లో వణుకు మొదలైందని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా పేర్కొన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అరాచక,అవినీతి,ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో వెనుకబడిపోయిందన్నారు .వైసీపీ నాయకులు అవినీతితో డబ్బులు సంపాదించుకోవడమే ధ్యేయంగా పాలన సాగించాలని,ప్రజా సమస్యల పట్ల ఏమాత్రం వైసిపి ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు.అనంతరం జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చేసి,సర్వనాశనం చేశారని,వ్యవస్థలను నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.వైకాపా విముక్త ఏపీనే లక్ష్యంగా టిడిపి-జనసేన-బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికల సంగ్రామానికి సిద్ధమయ్యాయన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికలలో



అవినీతి సొమ్ము డబ్బులు చూపించి ప్రజలను మభ్య పెట్టాలని వైసిపి నాయకులు చూస్తున్నారని,ప్రజలు డబ్బులకు ప్రలోభ పడకుండా తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి,యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, షంషీర్,నాగూర్ వలి,ఎస్.ఏ.మస్తాన్,పఠాన్ ఖాదర్ ఖాన్, టిఎన్టియుసి రాజారెడ్డి,ఐఎన్జీ వైశ్య బ్యాంకు రమణ ,గిరీష్, పోతబోలు సుధాకర, ఇంతియాజ్, శంకర్, జీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై పెద్దలు వాక్చాతుర్యంతో అపద్ధాలు ప్రచారం

**ప్రతిఘటన ఉద్యమంతోనే ప్రజల అభివృద్ధి సాధ్యం.**

**అధికార యంత్రాంగం పేదల పక్షాన కాకుండా, కబ్జాదారులకు కొమ్ము కాస్తోంది.**

**నిస్వార్థ పరులైన పాలకులు కనిపించడం లేదు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్**

బద్వేల్ మేజర్ న్యూస్ :బద్వేలు స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవనం నందు కామ్రేడ్ డి.వెంకటేష్ , పి.కదిరయ్య, ఈ.రమణయ్య అధ్యక్షతన “వ్యవసాయ కార్మిక సంఘం” ఆధ్వర్యంలో “రాజకీయ శిక్షణ తరగతులు” ప్రారంభమయ్యాయి. రాజకీయ శిక్షణ తరగతులను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభిస్తూ మాట్లాడుతూ... భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచడమే నిజమైన దేశభక్తి అని తెలిపారు. భూమిలేని నిరుపేదలు గ్రామాల్లో కట్టు బానిసలుగా నూటికి 25 శాతం మంది జీవిస్తున్నారని వెల్లడించారు. పేదలపై పెద్దలు వాక్చాతుర్యంతో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, అభాండాలు వేస్తున్నారని ఆరోపించారు. భూమికోసం, ఇంటి స్థలం కోసం ప్రతిఘటన ఉద్యమాలతోనే ప్రజల నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ లాంటి మహానుభావులు పేదల అనుకూల అంశాలు చేర్చి, పేదలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు సమకూర్చడానికి, ప్రభుత్వ యంత్రాంగానికి అధికారాలు ఇస్తే, పేదల పక్షాన కాకుండా, అబ్జాదారులకు కొమ్ము కాస్తోందని విమర్శించారు. నిస్వార్థపరులైన పాలకులు కనిపించడం లేదని, స్వేచ్ఛగా జరగాల్సిన ఎన్నికలు ధనస్వామ్యం అయిపోయాయని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ..




పేదలకు ఉచితంగా ప్రభుత్వ భూములు ఇండ్ల స్థలాలు పంచేవరకు ఉద్యమాలు ఆగవని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉన్న పేదలను సర్వే చేసి, అర్హుల లిస్టు ప్రకటించి, వారికి పట్టాలు, పక్కా బిల్డింగులు, కనీస మౌలిక సౌకర్యాలు మంజూరు చేయాలని, కడప జిల్లా కలెక్టర్ కు, బద్వేల్ ఆర్డీఓ గారికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్న కబ్జాకోరులపై “ల్యాండ్ గ్రాబింగ్ కేసులు” రెవెన్యూ అధికారులు పెట్టటానికి ధైర్యం లేదని, పేదలు వేసుకున్న ప్రభుత్వ భూముల్లోని గుడిసెలను కూల్చడానికి, కాల్చడానికి, అక్రమ కేసులు బనాయించడానికి మాత్రం ధైర్యం ప్రదర్శిస్తున్నారని ఇది అధికార యంత్రాంగం దిగజారుడుతనానికి నిదర్శనమని, ఇప్పటికైనా మేమిచ్చే భూకబ్జా నేర ప్రవృత్తి కలిగిన పేర్లపై క్రిమినల్ కేసులో రెవిన్యూ వారు పెట్టి రిమాండ్లకు పంపించాలని లేకపోతే భూకబ్జాదారుల భరతం వ్యవసాయ కార్మిక సంఘం పడుతుందని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ మండలం సిపిఎం కన్వీనర్ బి.వెంకటేష్, గోపవరం మండలం రూరల్ సిపిఎం కన్వీనర్ పి.కదిరయ్య, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఈ.రమనయ్య, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ బాషా వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశానుసారం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధిష్టాన ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని సోమవారం ఉదయం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మేడ. విజయ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందని వారన్నారు. నిర్వహిస్తున్న ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో బలమైన వ్యక్తి ఒక్కడు కూడా లేరని వైసిపి వారు దుష్ప్రచారం చేస్తున్నారని ఇంతకంటే దౌర్భాగ్యమైన విషయం ఇంకొకటి లేదన్నారు. వైసీపీ పార్టీ పతనానికి సిద్ధమయ్యే రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ తెలుగుదేశం పార్టీని గెలిపించగల సత్తా కార్యకర్తలకు నాయకులకు ఉందని నిరూపించే రోజు దగ్గర్లో ఉందన్నారు. అంతేకాకుండా అత్యంత శక్తి గలిగిన నాయకులు తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం వేచి ఉన్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజంపేటకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వైద్య కళాశాలలతో పాటు జిల్లా కేంద్రం పక్కదారి పట్టిందని అన్నమయ్య జిల్లా వరద బాధితులకు నేటికీ పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించ లేదన్నారు. భూ కబ్జాలు అన్యాయాలు వంటి వాటితో వైసీపీ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ఈ నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం నల్లేరుపై నడకన్నారు. తమ నాయకుడు మేడా విజయభాస్కర్ రెడ్డి జిల్లా కేంద్ర ఉద్యమానికి ఎంతో కృషి చేశాడని వైసీపీ పార్టీ నాయకులు కేసులు పెట్టడం జరిగిందని నియోజకవర్గ ప్రజల్లో ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడం జరిగిందన్నారు. రాజంపేట నియోజకవర్గానికి టిడిపిలో సీటు కేటాయిస్తే కచ్చితంగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల .సుబ్రమణ్యం డాక్టర్ గాద .శివకుమార్, మోదుగల. నరసింహులు, చేపూరి బాల ఆంజనేయులు, దత్తాత్రేయులు, దిలీప్ కుమార్, బిల్లా .నవీన్ కుమార్, భాస్కర్ తదితరులు ఉన్నారు

## వైఎస్సార్సిపిలో చేరిన 50 కుటుంబాలు

**- సాదరంగా ఆహ్వానించిన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్**



మదనపల్లె, మేజర్న్యూస్ : మండలంలోని కొత్తఇండ్లు పంచాయతీ కన్వీనర్ హబీబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ సమక్షంలో దాదాపు 50 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీ పార్టీలో చేరాయి.వారందరికీ నిస్సార్ అహ్మద్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా నిస్సార్ అహ్మద్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ ఆనందంగా జీవిస్తున్నారన్నారు.సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ,సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులందరికీ చేకూరుస్తున్నారన్నారు.ఆయన పరిపాలన విధానం పట్ల ప్రతిపక్ష పార్టీల నాయకులు,కార్యకర్తలు వైసీపీలో చేరుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే సత్తా లేకనే చంద్రబాబు నాయుడు జనసేన, బిజెపితో పొత్తుపెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి,యువనాయకులు ఇర్ఫాన్,యూనస్,కౌన్సిలర్ రఫీ, కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు,ఈశ్వరమ్మ కాలనీ ఎంపీటీసీ బసిరి, ఎంపీటీసీలు రెడ్డెమ్మ,బషీరున్నీషా,వైసిపి యువ నాయకులు రాటకొండ నవీన్, బాబాజాన్,రజక హరి,కిజర్ ఖాన్,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బెల్లె రెడ్డిప్రసాద్ దంపతుల మద్ధతు కోరిన షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్న్యూస్ : త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికలలో మీ మద్ధతు ఎంతో అవసరమని మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా కురబ సామాజిక వర్గంలో బలమైన నేతగా గుర్తింపు తెచ్చుకున్న, కురబ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లె రెడ్డి ప్రసాద్ ఆయన సతీమణి కురవంక ఎంపీటీసీ బెల్లె హారతిలను కోరారు. సోమవారం కురువంకలోని వారి స్వగృహానికి షాజహాన్ బాషా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.షాజహాన్ బాషాకు బెల్లె రెడ్డి ప్రసాద్ దంపతులు అపూర్వ స్వాగతం పలికారు.ప్రస్తుత రాజకీయ అంశాలపై వారు కాసేపు చర్చించుకున్నారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ అధిష్టానం ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా తనను ప్రకటించిందని ఇందుకు మీ సహాయ, సహకారాలు అందించాలని,తనతో కలిసి రావాలని కోరారు.తన విజయానికి కృషి చేస్తే భవిష్యత్తులో రాజకీయ ప్రాధాన్యతను కల్పిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం బెల్లె రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ షాజహాన్ బాషాకు నియోజకవర్గ ప్రజలతో మంచి సంబంధాలు కలిగిన నేతగా గుర్తింపు ఉందని,ఆయన ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు నియోజకవర్గ గణనీయమైన అభివృద్ధి సాధించిందని కొనియాడారు.ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా ఆయన ఎంపిక కావడం శుభసూచకమని,త్వరలోనే తమ సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు కలిసి తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా షాజహాన్ బాషాకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఆయన గెలుపు కోసం కురుబ కులస్తులను ఏకతాటిపైకి తీసుకొస్తానన్నారు. ఇందులో భాగంగా కురువంకలోని భువనేశ్వరి అమ్మవారి ఆలయాన్ని షాజహాన్ బాషా సందర్శించారు.ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కురువంక మాజీ సర్పంచ్ మోహన్,టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి వినోద్ కుమార్,జనసేన సీనియర్ నాయకులు టి.శ్రీనివాసులు,వార్డు మెంబర్ నాగరాజు,మాజీ సర్పంచులు ఆర్.కె.శ్రీనివాసులు,కప్పల శ్రీరాములు,బిజెపి మండల కార్యదర్శి అంకిశెట్టిపల్లి రాజన్న,జెసిబి వేణుగోపాల్,కురవంక సునీల్ కుమార్,కాంట్రాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి మారుపేరు రెడ్డప్పనాయక్..!



తంబళ్లపల్లె, మేజర్న్యూస్, తంబళ్లపల్లి ఏఎస్ఐ రెడ్డప్ప నాయక్ విధి నిర్వహణలో ఉంటూ గుండెపోటుతో మృతి చెందాడు. సర్వసాధారణంగా పోలీసులు విధి లేని పరిస్థితుల్లో అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి ప్రతిపక్ష నాయకుల పై జులుం ప్రదర్శించడం చూస్తుంటాము. అయితే ఏఎస్ఐ రెడ్డప్ప నాయక్ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా ఇరువర్గాలను సమన్వయపరిచి పరిష్కరించే సామర్థ్యం ఆయన నైజం. పోలీస్ స్టేషన్ల కు వచ్చే కేసులను తనదైన శైలిలో పరిష్కరించి అందరి మన్ననలు పొందిన రెడ్డప్ప నాయక్ విధి నిర్వహణలో గుండెపోటుతో మృతి చెందడం పోలీసు శాఖకు తీరనిలోటని తెలుగుదేశం పార్టీ నాయకుడు మంత్రి గిరిధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ప్రతినిధిగా తంబళ్లపల్లెలో రెడ్డప్ప నాయక్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గిరిధర్ రెడ్డి తో పాటు మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, తరుగు శివారెడ్డి, రెడ్డి కోట మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డి, మాజీ మల్లయ్య కొండ చైర్మన్ గంగుల్ రెడ్డి, యువ నాయకుడు ఆర్కిటెక్చర్ బత్తిని శశిధర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, జనసేన శంకర్ రెడ్డి, శివ, మదన, సోమశేఖర్, జయరాం రెడ్డి, రామచంద్రారెడ్డి, పురుషోత్తం, గురునాథ్ రెడ్డి, నరసింహులు, కృష్ణారెడ్డి, నరేంద్ర నాయుడు, సుధాకర్, నారాయణ, శివకుమార్ నాయుడు, మైనార్టీ నాయకుడు మునాఫ్ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు రెడ్డప్ప నాయక్ భౌతిక కాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## అమీర్ భాష పుట్టా సమక్షంలో తెదేపాలో చేరిక




మైదుకూరు, మేజర్న్యూస్ : మైదుకూరు మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన అమీర్ భాష,నాగిరెడ్డి, దావూద్ భాష, జాగీర్, మన్సూర్, సుబ్బరాయుడు, ముస్లీన్,ని సార్, ఫక్రుద్దీన్, బషీర్ తదితరులు మైదుకూరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి, నా గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషం. నా గెలుపు కోసం కృషి చేసే వారందరినీ నేను ఎప్పుడు మర్చిపోను అని మీకు నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మారుతి, ఆకుల కృష్ణయ్య, సుబ్బరాయుడు, అక్బర్,రాకెట్ రఫీ,అన్వర్, ఎస్ఎన్ఆర్ యబ్, తదితర నేతలు భారీగా పాల్గొన్నారు.

## ధ్వజా రెడ్డికి ఘన సన్మానం



రైల్వే కోడూరు, మేజర్న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని ఓ కొత్తపల్లి గ్రామానికి చెందిన దూదేకుల సంఘానికి చెందిన యువకులు ఘనంగా మండల ఉపాధ్యక్షుడిని సన్మానించారు. ముఖ్యంగా ఈ గ్రామం నందు మసీదు సమస్యల పట్ల పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు రామిరెడ్డి ధ్వజారెడ్డి సానుకూలంగా ఉన్నారని వారు తెలిపారు. ముఖ్యంగా దూదేకుల సంబంధించిన మసీదు విషయంలో పూర్తిస్థాయిలో నిర్మాణాలను చేపట్టాలని వారు ధ్వజారెడ్డికి విన్నవించారు.

## పదో తరగతి పరీక్షలకు 8 మంది గైర్హాజరు

సుండుపల్లి, మేజర్న్యూస్ : మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని రాయవరం జీకే రాచపల్లి సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కేంద్రాలుగా పరీక్షలు నిర్వహించారు. సుండుపల్లెలో 192 మంది గాను 5మంది జీకే రాచపల్లిలో 190 మందికి ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని 144 సెక్షన్ అమలుపరిచారనీ పేర్కొన్నారు.

## తల్లి బిడ్డ సంరక్షణే లక్ష్యం

**సిడిపిఓ వి.సునీత**



వేంపల్లె, మేజర్న్యూస్: తల్లి బిడ్డ సంరక్షణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మార్చి 9 నుంచి 23 తేదీ వరకు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. సోమవారం మండల పరిధిలోని అలవలపాడు గ్రామంలో ఆమె అంగన్వాడీలతో కలిసి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దాదాపు 15 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గర్భిణీ, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, రక్తహీనత, ముర్రుపాలు తదితర వాటిపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పిల్లల్లో పోషకాహారం లోపం, పెరుగుదల పర్యవేక్షణ, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం, ఖర్జూరం, రాగులు, జొన్నలు, మినుము, పెసలు, పాలు, కోడి గుడ్లు తదితర వాటి ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరత్న, ఏఎన్ఎం రమాదేవి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలసికట్టుగా పనిచేద్దాం...

## ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకుందాం

### – తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పిలుపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : టిడిపి – జనసేన – బిజెపి శ్రేణులు సమిష్టిగా పనిచేసి మదనపల్లి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషాను గెలిపించుకుందామని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పిలుపు నిచ్చారు. సోమవారం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా నీరుగట్టువారి పల్లి లోని శ్రీరామ్ చినబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా వారిరువురిని టిడిపి నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ షాజహాన్ బాషా గతంలో మదనపల్లి ఎమ్మెల్యేగా విజయవంతంగా పనిచేశా రన్నారు. అంతేకాకుండా ప్రజలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నా యన్నారు. పొత్తులలో భాగంగా టికెట్లు ఆశించిన వారికి చాలా మందికి అవకాశం దక్కలేదని,ఇందుకు ఎవరు నిరుత్సాహపడకూడదన్నారు. ఉమ్మడి అభ్యర్థులు గెలుపు కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ తగిన ప్రాధాన్యతనిస్తారన్నారు. అరాచక వైకాపాలను సాగనంపేందుకు మూడు పార్టీల నాయకులు,ప్రజలు సిద్ధం కావాలన్నారు. అదేవిధంగా షాజహాన్ బాషాను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రామాంజనేయులు, యోగేశ్వర బాబు (పెదబాబు),ఎస్.ఏ.మస్తాన్,దొరస్వామి నాయుడు, నాదెండ్ల అరుణ్ తేజ్, ప్రణవ్ రాయల్,మోడం నాగరాజు,మహబూబ్ ఖాన్,శ్రీరాములు, హోటల్ శంకర, బండి అమర,తుమ్మగింజల వెంకటేష్,ఖాజా హుస్సేన్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రజాగళం ఘనవిజయం... కూటమిదే అధికారం

## వైసిపి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం - టిడిపి నేతలు

రాజంపేట మేజర్ న్యూస్: వైకాపా అవినీతి అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని,వైసిపి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వనాశనం అయిందని పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్య దర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు గార్లు తెలియజేశారు. ఈసందర్భంగా కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ వైయస్సార్సీపి, కాంగ్రెస్ పార్టీలో వేరు కాదని,రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందిన వాని వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాలని,వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వైకాపా మంత్రులు అభివృద్ధిలో కాకుండా అవినీతిలో పోటీపడుతున్నారని, వైకాపా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వారికి అర్థమైంది అన్నారు. అదేవిధంగా రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేసిందని,2019 అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పూర్తిగా పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని వైయస్సార్సీపి హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులు అన్ని అద్వానంగా



మారాయన్నారు. కలెక్టరేట్ కార్యాలయాలు,రైతు బజార్ భవనాలు,ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను వైసీపీ ప్రభుత్వం తనకా పెట్టిందని ఇరువురు నాయకులు విమర్శించారు. రాబోయే ఎన్నికలలో తెదేపా, జనసేన,భాజాపా కూటమిదే విజయమని కేంద్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ నియోజకవర్గ యువ నాయకులు పరుశు రాం నాయుడు, సూర్యనారాయణ రాజు ,హరికృష్ణ, పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# గొంతెండుతోంది

కార్డు ఉంటుంది ఆధారమే ఉండదు, దాదాపు 40 మంది పిల్లలు ఉంటారు బడి మాత్రం ఉండదు. మరి బడికి వెళ్లాలంటే 10 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుంది. పింఛన్కు అర్హత ఉండే వృద్ధులు ఉన్నారు. కానీ పింఛన్ రాదు. కారణం వీరికి ఆధార్ కార్డు పుణ్యమా అని మనుషులనే ఆధారం దొరికింది కానీ సంక్షేమ పథకాలు అందించే రేషన్ కార్డు గాని, ఇతర సంక్షేమ పథకాలు గాని వీరికి లభించలేదు. మరి అనేక సంవత్సరాలుగా వీరు ఒక గుర్తింపు కోసం పాకులాడుతూనే ఉన్నారు. అనేకమార్లు వీరికి పక్కా గృహాలు కట్టిస్తాం, సంక్షేమ పథకాల అందిస్తాం, పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తాం అంటూ నమోదులైతే చేసుకుంటు న్నారు గాని వీరి బతుకులు మాత్రం ఏ మాత్రం మారడం లేదు. అసలు ప్రస్తుతం తాగేందుకు మంచినీళ్లు అందక గొంతుతో పక్క పొలాలపై వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడుతున్నారంటే మరి ఈ వైఎస్ఆర్ ఎస్టీ కాలనీ వాసుల బాధలు ఎలా ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవద్దు. మరి అందరికీ అవి చేసాం ఇవి చేసాం అని చెప్పుకునే ప్రభుత్వాలు మరి ఏ ఎదుగు బోదుకు లేని పుల్లంపేట మండలం బావికాడపల్లిలో సమీపంలో ఉన్న ఈ ఎస్ టి ల పై మాత్రం ఎందుకు దృష్టి సారించలేదో ఎవరికీ అంత చిక్కడం లేదు. మరి ప్రస్తుతం ఎన్నికల సీజన్ నడుస్తుండడంతో ఏ నాయకుడైనా తమ బాధలు తీర్చకపోతారా అని ఈ అమాయక ఎస్టీలు ఎదురుచూస్తున్నారు. ఓట్ల కోసం భారీగా ఖర్చు పెట్టే నాయకులు ఈ ఎస్టి కాలనీ పై కూడా దృష్టి పెట్టాలని పలువురు వేడుకుంటున్నారు.

### రేషన్ కార్డులు వచ్చేది ఎప్పుడు?



వైయస్సార్ ఎస్టి కాలనీలో నివాస ముంటున్న ఎస్టీలకు ఆధార్ కార్డులు ఉన్నాయి కానీ వారు దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు మాత్రం నేటికీ వారికి అందుబాటు లోకి రాలేదు. ఇందువలన అనేక సంక్షేమ పథకాలను కోల్పోయామని, ఆఖరకు జగనన్న ఇంటికి దరఖాస్తు చేసుకోవాలన్న అనర్హుల మవుతున్నామని, ముసలివారు పింఛన్కు దరఖాస్తు చేసు కునేందుకు కూడా అవకాశం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వచ్చి మీకు అన్ని విధాల వేగవంతంగా సహాయ సహ కారాలు అందించి అన్ని పథకాలు అందిస్తామని చెప్పడం తప్పిస్తే చేసిందేమీ లేదని, ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరిస్తారో లేక ఎన్నికల సమయంలో ఉత్తుత్తి హామీలు ఇచ్చి నాయకులు జారుకుంటారో చూడాలని వారు తెలియజేశారు. మొత్తానికి పుల్లంపేట మండలం భావికాడపల్లి సమీపంలోని వైయస్సార్ ఎస్ టి కాలనీలో ఎస్టీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. మరి ఈ వేసవిలో అధికారులు స్పందించి వారి గొంతు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

చిన్నమండెం మేజర్ న్యూస్: చిన్నమండ మండలంలో సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఈఓ శివ నాయక్ తెలిపారు మొత్తం మండలంలో 418 మంది విద్యార్థి విద్యార్థులు ఉండగా అందులో మొదటి పరీక్ష కు 8 మంది పరీక్షకు రాలేదని ఎంఈఓ శివ నాయక్ తెలిపారు. మండలంలోని చిన్నమండెం హైస్కూలు. ఉర్దూ హై స్కూల్. చిన్నమండెం బాలికల ఉన్నత పాఠశాల. మోడల్ స్కూల్. కస్తూర్బా స్కూలు. మల్లూరు హైస్కూలు. చాకిబండ హైస్కూలు. దిగువగొట్టి వీడు హైస్కూలు తదితర హైస్కూల్లో ఉన్నటువంటి విద్యార్థి విద్యార్థులు చిన్నమండెం మోడల్ స్కూల్ నందు పరీక్షలు ప్రశాంతంగా రాసినట్లు ఎంఈఓ తెలిపారు

# సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే కేంద్ర బలగాలతో కవాతు.

## ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్న్యూస్:సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించామని, ప్రజ లందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు మరియు అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ లతో కలిసి ప్రత్యేక సాయుధ బలగాలు మరియు స్థానిక పోలీసులతో రాయచోటి లోని శివాలయం సర్కిల్ వద్ద నుండి మదనపల్లి రోడ్డు కొత్తపేట, జగదాంబ సెంటర్, తదితర ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా ప్రజలలో ఎటువంటి భయభ్రాంతులు లేకుండా, ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం కోసం కేంద్ర సాయుధ బలగాలు మరియు స్థానిక పోలీసులతో కలిసి రాయచోటి పట్టణంలో పోలీసుల కవాతు నిర్వహించామన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం అందించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు పోలీసు వారు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పది పరీక్షలు ప్రారంభం



అట్లూరు, మేజర్న్యూస్: సోమవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులందరూ 8:45 గంటలకే పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లిపోయారు పరీక్ష కేంద్రాన్ని పదవ తరగతి అబ్జర్వర్ వెంకట కృష్ణారెడ్డి విద్యార్థులందరినీ తనిఖీ చేసి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పరీక్షలు జరిగేలా చూడాలని చీఫ్ ను ఆదేశించారు. అట్లూరు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 172 మంది విద్యార్థులకు గాను168మంది విద్యార్థులు హాజరైనారు. నలుగురు విద్యార్థులు పరీక్షల కు హాజరు కాలేదు. విద్యార్థులకు త్రాగునీరు సదుపాయం , అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా ఫ్లయింగ్ అధికారి మైదుకూరు ఎంఈఓ గారు కూడా తనిఖీ చేశారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్లూరు ఎస్సై కేసిరాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఉపాధిలో అవినీతిని ఆట కట్టించేది ఎవరు..!

## నెల నుండి కూలీలకు కూలి అందని వైనం

చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ఉపాధి హామీ అధికారుల పనితీరుపై మండల వ్యాప్తంగా సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేదవాడి ఆకలి తీర్చడానికి వలసలను అరికట్టడానికి లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ప్రారంభమైనప్పటికీ ఆ పథకంలో లొసుగులు అక్రమార్కుల పాలిట అక్షయపాత్రలా తయారయ్యాయి ఇటీవల మండలంలో క్షేత్ర సహాయకుడి పై భారీ స్థాయిలో అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ సాక్షాత ఆధారాలతో సహా బయట పెట్టినప్పటికీ ఆ బాధితునిని కాపాడటమే అధికారులు పనిగా పెట్టుకున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోకపోతే అవినీతికి రాచబాట వేసినట్టే అవుతుందని మిగతా వారు కూడా అదే బాటలో ప్రయాణించే అవకాశం ఉందని అలాంటి వారిని రాజకీయ నాయకులు కానీ జిల్లా స్థాయి ఉన్నత అధికారులు కానీ క్షమించి వదలకూడదని ప్రజలు చర్చించుకుంటున్నారు రికార్డుల భద్రత నిర్వహణపై కూడా తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నప్పటికీ వారు రికార్డుల భద్రతపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటే వారి పనితీరు ఏ పార్టీతో అర్థం చేసుకోవచ్చు అని సమాజసేవకులు హెచ్చరిస్తున్నారు వేసవికాలం ప్రారంభమైనప్పటి నుండి ఉపాధి సిబ్బంది కల్పించవలసిన అనేక రకాల సౌకర్యాలు కల్పనలో కూడా సరిగా కనిపించడం లేదని విమర్శలు ఉన్నాయి ఉపాధి హామీ కూలీకి తను ఎన్ని రోజులు పనికి వెళ్లిందో కచ్చితంగా వారికి తెలియజేయవలసిన అవసరంతో పాటు వారికి ఓచర్ను కూడా ఇవ్వాలి అలాంటివి ఉపాధి హామీ సిబ్బందికి కొట్టడం లేదు అడుగడుగునా నిబంధనలు అతిక్రమిస్తున్నారని విమర్శలు ఉన్నాయి అలాగే చిట్వేలు అవెన్యూ ప్లాంటేషన్ తీరు కొన్ని ప్రాంతాలలో అద్భుతంగా ఉన్నప్పటికీ మరి కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా కనబడడం లేదని దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రజలు విమర్శిస్తున్నారు కొన్ని ప్రాంతాల్లో పనులు కల్పించడంలో కూడా ఉపాధి హామీ సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రతి కుటుంబానికి సంవత్సరానికి వంద రోజులు కల్పించాల్సిన బాధ్యత ఉపాధి హామీ సిబ్బంది పైన ఉందని కేవలం వారు నిర్లక్ష్యం కారణంగా అనేకమంది ఉపాధి హామీ కూలీలు తమ పరిధిలో పూర్తి చేసుకోలేకపోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పనిచేసిన ఉపాధిహామీ కూలీల గత ఆరువారాల నుండి వారు



చేసిన పనికి కూలి అందక తీవ్ర స్థాయిలో కూలీలు ఇబ్బంది పడుతున్నారు అధికారులను వివరణ అడగగా ప్రభుత్వము నుండి రాలేదని ప్రభుత్వం ఎప్పుడైతే నిధులు విడుదల చేస్తుందో అప్పుడే కూలీలకు వేతనాలు వస్తాయని వారు తెలియజేయడం జరిగింది తక్షణమే స్పందించి ఉపాధి హామీ లో పని దినాలు పని దినాలు పూర్తిగా గాని కూలీలకు పని కల్పించి విధంగా చర్యలు తీసుకుంటారని జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ను ప్రజలు కోరుతున్నారు కొంతమంది కూలీలు ఉపాధి హామీ పనికి పోక పోయినప్పటికీపోయినా వారికి పని దినాలు వేసి కూలి వచ్చే విధంగా క్షేత్ర సహాయకులు చేస్తున్నారని పలుకుతున్నారని విమర్శలు ఉన్నాయి చిట్వేలు ఉపాధి హామీ సిబ్బంది పనితీరులో మార్పు రావాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఉపాధి హామీలో అవినీతిని అడ్డుకట్ట వేసే సామాజిక తనిఖీ బృందాన్ని కూడా హైటెక్ లెవల్ లో చిట్వేలి సిబ్బంది వారిని తప్పుదోవ పెట్టించారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు సాక్షాత్తు కొన్ని పంచాయతీలలో పూర్తిగా ఉపాధి హామీ కార్డు తెలియకుండానే గ్రామసభలు పూర్తి చేశారని ఇది ప్రజాస్వామ్య పథక పురోభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తుందని సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు.

# కబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయాలనుండి వైదొలుగుతాం

### మాజీ ఎమ్మెల్యే కమలమ్మ

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని తమ నివాసంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పీఎం కమలమ్మ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమలమ్మ తమ భూమిని కబ్జా చేసినట్లు ధర్మ యుద్ధం పేరుతో కరపత్రాలు ముద్రించడం తమకు బాధ కలిగించే విషయం అన్నారు .మా తండ్రి దండ్రులు మరియు మేము ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాల్లో పనిచేశామన్నారు. మా కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకొని 2009లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు నన్ను బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తమ శక్తి మేరకు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. తమకు సహాయం కోరిన ఎంతో మందికి సేవ చేయడం జరిగిందన్నారు. ఏ ఒక్కరికి ఎక్కడ కూడా తాను అన్యాయం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ కూడా చెడ్డపేరు తీసుకురాలేదన్నారు. 2003 వ సం" 1095 సర్వే నంబర్ లో 23 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్టర్ చేయించుకున్నానన్నారు. ఈ స్థలాన్ని కూడా కొంతమంది వ్యక్తులు పేజీ పెట్టినప్పుడు 2022 సంవత్సరంలో ప్రస్తుత ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. 1090,1094 సర్వే నెంబర్ల లో మాకు గాని మా కుటుంబ సభ్యుల పేరుతో గాని ఎటువంటి భూమి మాకు లేదన్నారు. ఈ సర్వే నంబర్లలో మేము రంగసముద్రం పంచాయతీకి చెందిన రుద్రవరం రాముకు ఎటువంటి భూమి అమ్మలేదన్నారు. అతనికి మాకు ఎలాంటి సంబంధం లేదన్నారు.



అనవసరంగా ఈ విషయంలో కొందరు తమపై లేనిపోని అసత్యఆరోపణలు చేయడం తగదు అన్నారు. అనవసరంగా తమపై అభండాలు వేయొద్దని ,తమ నీతిని శంకించవద్దని ఆమె కన్నీరు పెట్టారు. ఇలాంటివి మరొకసారి పునరావృతం కాకుండా వారిపై చట్టపరంగా ముందుకు వెళ్తామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా సరే ఒక్క సెంటు స్థలము కబ్జా చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల్లో నుండి తప్పుకుంటానని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పిసిసి అధ్యక్షురాలుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. అలాగే బద్వేల్ అభ్యర్థి విషయంలో పార్టీ అధిష్టానం మేరకు నడుచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమల్ ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

చెన్నూరు మేజర్‌న్యూస్: మండలంలోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల, ఆర్ ఆర్ పాఠశాల కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జెడ్పి బాలికల పాఠశాల కేంద్రంలో 183 మంది హాజరు కావాల్సి ఉండగా 177 మంది విద్యార్థులు హాజరయ్యారు.6 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఆర్ ఆర్ పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పరీక్షకు 168 మంది హాజరు కావాల్సి ఉండగా 167 మంది హాజరయ్యారు. ఒకరు గైర్హాజరయ్యారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉండడంతో పరీక్షా సమయానికంటే ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది కేంద్రాల ద్వారాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద సీఐ పార్థసారథి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు,వైద్య సిబ్బంది వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పార్వతికి డాక్టరేట్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మదనపల్లి నందు ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న ఎం.పార్వతి డాక్టరేట్ పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి డాక్టర్ పట్టాను అందుకున్నట్లు,ఏ కంపరేటివ్ స్టూడై అఫ్ ది సెలెక్టెడ్ షార్ట్ ఫిక్షన్ అఫ్ ఆర్.కె. నారాయణ అండ్ విలియం ఫాల్కనర్ అను అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్‌ను అందించినట్లు ఆయన అన్నారు.కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ సమీనా తదితరులు అభినందనలు తెలియ జేశారు.

## మొదటి రోజు 17 మంది గైర్హాజరు



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండలంలో 10వ తరగతి పరీక్షలు మొదటిరోజు సజావుగా జరిగాయని మండల విద్యాశాఖాధికారి శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షనకు, ప్లై ఇంగ్ స్క్వాడ్ గా ప్రొద్దుటూరు డీ.వై. ఇ. ఓ. కృష్ణప్ప , డిప్యూటి థశీల్దార్ మాధవీ లత, మండల విద్యాశాఖాధికారి-1 శివ ప్రసాద్ పాల్గొన్నారు. వీరు మండలంలోని అన్ని పరీక్షకేంద్రాలను సందర్శించి, పరీక్షలు సజావుగా జరగడానికి కావలసిన సూచనలు, సలహాలు అందించారు. పరీక్షకేంద్రంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని ఆయన సూచించారు. చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సి" సెంటర్ కావున బందోబస్తు మామూలు కన్న మరింత ఎక్కువగా ఏర్పాటు చేయడమైనదని, సిట్టింగ్ స్క్వాడ్ కూడా ఏర్పాటు చేసామని మండల విద్యాశాఖాధికారి తెలియజేసారు. మొదటి రోజు పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 818, ప్రైవేట్ అభ్యర్థులు 37 మంది పరీక్షలు వ్రాయవలసి ఉండగా, పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 817, ప్రైవేట్ అభ్యర్థులు 21 మంది హాజరు కాగా, రెగ్యులర్ విద్యార్థులు 01, ప్రైవేట్ అభ్యర్థులు 16 మంది గైర్హాజరు అయ్యారని తెలియజేసారు.

## హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

### టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం లోని, చాపాడు మండలం, అయ్యవారిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని రామదాసు పురం గ్రామానికి చెందిన చర్లపల్లి హనుమంతు అను టిడిపి కార్యకర్త ప్రొద్దుటూరుకి పోతుంటే మైదుకూరు ప్రొద్దుటూరు రోడ్డులో యాక్సిడెంట్ జరిగి కాలు విరిగినది. ప్రొద్దుటూరు లోని కల్లూరి ప్రసాద్ రెడ్డి హాస్పిటల్లో అడ్మిట్ అయినారు. వాళ్ళ కుటుంబ పరిస్థితి బాగాలేనందున హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లె గ్రామ సర్పంచ్ రహమతుల్లా ఉపసర్పంచ్ నాగన్న పి.రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోండి




బద్వేల్‌టౌన్, మేజర్‌న్యూస్ : యస్.బి.వి.ఆర్. డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.యూనిట్ -3 స్పెషల్ క్యాంపులో భాగంగా మడకల వారిపల్లిలో మొదటి రోజు "ఓటు గురించి అవగాహన కార్యక్రమం యస్.బి.వి.ఆర్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. వెంకట సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ కె. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామిక భారత దేశంలో ప్రతీ పౌరుడికి కుల, మత, లింగ, వర్గ, వర్ణ, ప్రాంతీయ బేధం లేకుండా ఓటును వినియోగించుకునే హక్కు ఉంది. సమర్థవంత మైన నాయకున్ని ఎన్నుకోవడం పై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఏ గ్రామం అయినా, రాష్ట్రం అయినా దేశం అయిన మంచి అభివృద్ధి సాధించాలంటే శక్తి వంతమైన నాయకున్ని ఎన్నుకున్నడే మన భవిష్యత్తు కు బంగారు పునాదులు వెయ్యగలం అని యువత కి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్. ఎస్. ఎస్ పివో ఇ. మహేశ్, చరిత్ర అధ్యాపకులు రామచంద్రయ్య ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఉత్తమ పాఠశాల అవార్డు అందుకున్న నందకిషోర్ గౌడ్



రాజంపేట మేజర్ న్యూస్ : ఎన్ఐఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన బోలో ఇంగ్లీష్ కోర్స్ ప్రాజెక్ట్ లో తమ పాఠశాల జాతీయస్థాయి ఉత్తమ పాఠశాలగా అవార్డు అందుకున్నదని పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల పట్టు సాధించ డానికి ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి కృషితో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులకు జూమ్ తరగతుల ద్వారా శిక్షణ అందించి విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇచ్చి మెలుకువలు నేర్పడం జరిగిందని, ఇందులో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ పరీక్షల్లో గత ఏడాది తమ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి, అదే ఉత్సాహంతో ఉపాధ్యాయుల కృషి ఫలితంగా నేడు జాతీయస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికవ్వడం జరిగిందని అన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఎన్ఐఎస్ఏ అధ్యక్షులు కుల భూషణ్ శర్మ, బోలో ఇంగ్లీష్ చైర్మన్ అమిత్ చేతులమీదుగా తాను అవార్డు అందుకోవడం జరిగిందని, తమ ఉపాధ్యాయ బృందంతోపాటు ప్రత్యేకించి ఉపాధ్యాయురాలు సుజిని కృషి ఫలితంగా ఈ అవార్డు రావడం జరిగిందని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, నేటి పరిస్థితులకనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు తర్ఫీదునిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని వివరించారు. తమ పాఠశాలకు ఉత్తమ అవార్డు రావడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రశాంతంగా 10 తరగతి పరీక్షలు



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో సోమవారం నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా కట్టుదిట్టంగా ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు మండలంలో దాదాపు 1440 మందికి పైగా పదో తరగతి పరీక్షలను రాస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. అందులో 40 మంది గైహాజరయ్యారు. పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా ఎస్సై డాక్టర్ నాయక్ పర్యవేక్షణలో ఈ పరీక్ష కేంద్రాలను తనిఖీ నిర్వహించారు.

## వారపు సంతలు వేలం 44.76 లక్షలు ఖరారు



గాలివీడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కూరగాయల సంత, జీవాలసంత, దినసరి బస్టాండు గేటు వేలం పాటలు శనివారం పూర్తయ్యాయి. రాయచోటి డివిజన్ డీఎల్‌పీఓ పార్వతి, ఈఓపియర్డి,పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా కూరగాయల సంత 13,51,000, జీవాల సంత 24,30,000 బస్టాండు గేటు దినసరి 6,95,000 రూపాయలకు గుత్తేదారులు దక్కించుకున్నారు. గతేడాది కంటే ఈ సంవత్సరం 10 లక్షలు తగ్గిపోవడం పట్టణ ప్రజలను నిరాశపరిచింది. 1 ఎప్రిల్ 2024 నుంచి 18మార్చి 2025 వరకు కొనసాగనుందని పంచాయతీ సెక్రటరీ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి యదుభూషణ్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు చిన్న అగ్రహారంకు చెందిన సిసి రోడ్ల నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిపివేయడంతో పనులను పునరుద్ధించాలని గ్రామ ప్రజలు స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట బైఠాయించారు. గ్రామానికి పోయే రహదారికి ఇరువైపులా ఆక్రమణకు గురికావడం మరియు సంబంధిత కాంట్రాక్టర్ ను కొంత మంది ఇబ్బందులకు గురి చేయటంతో సీసీ రోడ్ల కాంక్రీట్ నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి అని అన్నారు. గతంలో రోడ్డు 20 అడుగులు ఉన్నాయి కానీ నేడు ఆక్రమణలకు గురై పది అడుగులకు ఉన్నాయన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వం మా గ్రామానికి ఐదు మీటర్లతో 16 అడుగుల సిసి రోడ్ల నిర్మాణం మంజూరు చేశారన్నారు. ఈ విషయమై సంబంధిత బద్వేల్ మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్, ఎమ్మార్వో ఆర్డీవోలకు వినతి పత్రం అందించిన ఇప్పటివరకు గ్రామ ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ప్రభుత్వం వారు సర్వేయర్‌ను పంపించి కొలతలు వేయించి ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి గ్రామ ప్రజలకు తగు న్యాయం చేయాలని కోరా రు. ఈ సందర్భంగా వారు స్థానిక బద్వేల్ ఎమ్మార్వోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## బస్సులను వాహనాలను తనిఖీ చేసిన ఎన్నికల ఫ్లేయింగ్ స్క్వాడ్



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : సుండుపల్లి మండల కేంద్రంలో పీలేరు బస్సులను, వాహనాలను ఎన్నికల ఫ్లేయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు. ఎన్నికల ఫ్లేయింగ్ స్క్వాడ్ అధికారి సురేష్ బాబు తెలియజేస్తూ దేశమంతా ఎన్నికలు కోడ్ అమలవుతున్న నేపథ్యంలో బస్సులో నందు వాహనాల నందు ప్రతిరోజు తనిఖీ చేయడం జరుగుతుందని, ఎన్నికల నివాలులు ప్రకారం 50 వేల రూపాయలు కంటే ఆ పైన నగదు తీసుకెళ్తే ఆధారాలు లేకుంటే ఆ నగదును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వీరి వెంట ఎన్నికల అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడాకు శుభాకాంక్షలు తెలిపిన వావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి



సిద్దవటం, మేజర్‌న్యూస్ : సిద్దవటం మండల వైసీపీ ఇంచార్జ్ మేడ మధుసూదన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం మండల వైయస్సార్ పార్టీ మండల యూత్ కన్వీనర్ మావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి వైసిపి నేత నారాయణరెడ్డి ఘనంగా సత్కరించి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా మేడా కుటుంబ సభ్యులు ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆదుకున్నారని, అటువంటి కుటుంబంలో నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న మండల వైసీపీ ఇంచార్జ్ మేడ మధుసూదన్ రెడ్డికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు.

## కార్మికులకి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసుబ్బారెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఏపీ పిటిడి ఆర్టీసీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంట్రాక్టు పద్ధతిన కాకుండా ఆర్టీసీ ద్వారానే వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు.ఏపీపిటిడి ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం సోమవారం మదనపల్లి ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీపిటిడి ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కాంట్రాక్టు ద్వారా వేతనాలు చెల్లించడం కారణంగా ఉద్యోగులు నష్టపోతున్నారని ఇచ్చే వేతనాలలో కూడా వ్యత్యాసం ఉందన్నారు. కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరారు.గ్యారేజు సిబ్బందితో పాటు అందరికీ వీక్లీ హాపులు,అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఉన్న వారికి 25 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచాలని కోరారు.సమస్యలు పరిష్కారం కోసం ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏపీ పిటిడి ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజపతి, మని ప్రసాద్, గౌరి శంకర్, సయ్యద్ భాషా, దిలీప్, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా రామాలయం గోపురం పనులు



పెనగలూరు, మేజర్‌న్యూస్: పెనగలూరు మండలం లోని సింగా రెడ్డిపల్లి హరిజవాడలోని శ్రీరామాలయం గోపురం పనులు శరవేగంగా పూర్తవుతున్నాయని ఆలయ పూజారి బందెల చిన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్‌లో జరగబోయే శ్రీ రామనవమి పురస్కరించుకొని ఆలయ గోపురం ప్రారంభించడం జరుగుతుందనీ, ఇందుకు సహకరించిన వారికి ఆ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఆ అయోధ్య రాముని కృపతో సుభిక్షంగా సంతోషంగా ఉండేందుకు రామాలయం నిర్మించడం చాలా ఆనందంగా ఉందని, రామాలయంలో గోపురం అద్భుతంగా నిర్మాణం అవుతుందని ప్రతి ఒక్కరు శ్రీరామనవమి రోజున వేడుకలలో పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

## ఉచిత విద్యకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

వేంపల్లె, మేజర్‌న్యూస్: ఉచిత విద్యాహక్కు చట్టం ప్రకారం 2025-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పేద వర్గానికి చెందిన పిల్లలకు 25 శాతం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంఇఓ-1 జాఫర్ సాదిక్, ఎంఇఓ-2 స్టాలిన్ బజాక్ లు వెల్లడించారు. సోమవారం వారు ఒక ప్రకటన ద్వారా పేర్కొంటూ ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తు ఆన్లైన్ లో సమర్పించాలని సూచించారు. అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధితులకు 5 శాతం, షెడ్యూల్డ్ కులాలకు 10 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 4 శాతం, బలహీన మైనార్టీ వర్గాలకు 6 శాతం చొప్పున మొత్తం 25 శాతం ఉచితంగా విద్యను అందించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింద న్నారు. ఉచిత విద్య కోసం ఆన్లైన్ సిఎస్ఇ.ఎపి.జీఓవి.ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

## అఖండ మెజారిటీ గెలుపే లక్ష్యంగా అడుగులు టీడీపీ నాయకులు



రాజంపేట, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించి రాజంపేట నియోజకవర్గంలో అఖండ మెజారిటీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని టిడిపి నాయకులు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు ) ఆదేశానుసారం సోమవారం జాతీయ రహదారిలో గల టిడిపి కార్యాలయం నందు రాజంపేట పట్టణ 15వ వార్డు టిడిపి నాయకులు చందా సుబ్రహ్మణ్యం, తెలుగు యువత ఉపాధ్యక్షులు చీనేపల్లి హరీష్, ఎస్సీ నాయకులు పందికాళ్ళ జయరాం, ముస్లిం నాయకులు షేక్ అలీ, రాము యాదవ్ లు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలమైన అభ్యర్థి లేరని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, నియోజకవర్గంలోని ఆరు మండలాలలోనూ పార్టీని ఒంటిచేత్తో గెలిపించగల సత్తా గలిగిన అనేక మంది నాయకులు తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజంపేట నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, వైద్య కళాశాల తో పాటు జిల్లా కేంద్రం కూడా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం, అన్నమయ్య వరద బాధితులకు నేటికీ సంపూర్ణ న్యాయం జరగకపోవడం, భూ కబ్జాలు వంటి విపరీత ధోరణితో వైసిపి ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని తెలిపారు. ఇటువంటి నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం నల్లేరుపై నడకేనని అన్నారు. తమ నాయకుడు మేడా బాబు జిల్లా కేంద్రం ఉద్యమంలో చురుకుగా వ్యవహరించాడని ఆయనపై వ్యక్తిగత కేసులు కూడా నమోదు చేయించారని, మేడా బాబుకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో విశేషమైన ఆదరాభిమానాలు ఉన్నాయని, ప్రత్యేకించి మేడా బాబు యువతకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాడని అన్నారు. ఆయనకు నియోజకవర్గ టికెట్ కేటాయిస్తే సునాయాసంగా గెలిపించుకుంటామని తెలిపారు. ఆయనకే కాక మరెవరికైనా టికెట్ కేటాయించినా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, టిడిపి గెలుపే తమ ఎజెండా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనుంజయ నాయుడు, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, ఎల్లంరాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి, చుక్కా వెంకటేశ్వర్లు, మండెం నాగరాజు, చుక్క కొండయ్య, నందలూరు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు టంగుటూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

## హాజరుకాని 8 మంది సప్లిమెంటరీ విద్యార్థులు అనారోగ్యంతో విద్యార్థిని మృతి



రాజుపాళెం మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రాజుపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.మండలంలోని ఎనిమిది జడ్పీ ఉన్నత మూడు ప్రైవేటు పుణ్యక్షేత్రమైనవెల్లాలలోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఏ సెక్షన్ 166 మంది బి సెక్షన్ లో 170 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో ఎనిమిది మంది సప్లిమెంటరీ విద్యార్థులు తెలుగుపరీక్షకు హాజరు కాలేదని పరీక్షల చీఫ్ సూపర్ డెంట్ నల్లదిమ్ము లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. పబ్లిక్ పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాటు చేశామన్నారు. తెలుగు పరీక్షకు ప్లేయింగ్ స్క్వాడ్అధికారి తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు సంబంధిత విద్యాశాఖ అధికారి ఓబులేసు పాల్గొన్నారు అయితే రాజుపాళెంలోని ఓ ప్రవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కొర్రపాడు గ్రామానికి చెందిన శ్రీపతి లిఖిత అనారోగ్యంతో మృతి చెందింది జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు పరీక్ష హాజరై వచ్చిన తర్వాతభోజనం ముగించుకుని ఉన్న సమయంలో మూర్ఛ వ్యాధికి గురైంది. ఈ విద్యార్థిని కొన్ని ఏళ్లుగా గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఉండేదని పాఠశాల యాజమాన్యం తెలిపారు. అనారోగ్యానికి గురైన ఆ విద్యార్థిని పాఠశాల యాజమాన్యం హుటాహుటిన మండల కేంద్రమైన రాజుపాళెంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆ విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉండడంతో ప్రొద్దుటూరులోని ఆసుపత్రికి తరలిస్తుండగా గుండె స్ట్రోక్ తో మృతి చెందినట్లు తెలిపారు.

# పైసలు కొట్టు ఎమ్మెల్యే టికెట్ పట్టు



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో పేరుకే రిజర్వేషన్ పెత్తనమంతా అగ్రవర్ణాలదే అని మాజీ డిసిసి బ్యాంక్ జనరల్ మేనేజర్ గాలి శెట్టి మనోహర్, మరియు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మాజీ మేనేజర్ పిల్లి చంద్రశేఖర్ ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా రిజర్వేషన్ రైల్వేకోడూరులో ఉన్న ఎటువంటి పరిస్థితుల్లో అగ్రవర్ణాల పెత్తనాలు తప్ప దళితులకు న్యాయం జరిగిన దాఖలాలు లేవని వారు ఆవేదన చెందారు. దళితల కాపాడుకుంటూ నిరంతరం అందరికీ అందుబాటులో ఉండి పోరాటాన్ని కొనసాగిస్తామని వారు ఇరువురు పేర్కొన్నారు. ముఖ్యంగా రానున్న ఎన్నికలలో దళితుల సత్తా ఏంటో చూపించి మాకంటూ ఒక ప్రత్యేకతను పోరాటంతో సాధిస్తామని వారు అన్నారు.

# మంచి చేసి ఉంటేనే ఆదరించండి ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మీకు, మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే ఆదరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిదిలోని 36వ వార్డులో కౌన్సిలర్ అలవలపాటి అరుణాదేవి. అలవలపాటి పురుసోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లుతో పాటు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలు పాల్గొన్నారు. వారికి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డ్ మెంబర్ కాకర్ల నాగశేషా రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి తనను ఎమ్మెల్యేగా, ఎంపీ గా అవినాష్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని అభ్య ర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వైకాపాకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన జగనన్నా సంక్షేమ పథకాలు ప్రతి గడవకు అందాయని అన్నారు. తదు వైకాపా ప్రభుత్వంలో నియోజక˘వర్గాన్ని అన్నికలుగా ఆభివృద్ధి చేశామని అన్నారు.

# విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

## పెద్దపల్లి రెవిన్యూ లో భూభాగోతం భూకబ్జాలకు నిలయంగా పెద్దపల్లి రెవెన్యూ రాత్రి వేళలో కట్టడాలు స్పందించిన వీఆర్వో రేణుక



సిద్ధవటం, మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి రెవెన్యూ బొగ్గుడి వారి పల్లి సర్వే నెంబర్ 870 నందు కొంతమంది ప్రభుత్వ భూమి అక్రమంగా రాత్రి వేళలో కట్టడాలు కట్టడం చర్చనీయంగా మారింది. నేషనల్ హైవే ప్రాంతం ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది బడా బాబుల హస్తంతో భూకబ్జాలు జరుగుతున్నాయని ఆ ప్రాంత ప్రజలు తెలియజేశారు. నిజమైన పేదవారికి సెంటు స్థలం కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని, నిరుపేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నవాళ్లే స్థలాలు దోచుకుంటూ బినామీ పేర్లతో స్వాహా చేస్తున్నారనీ ,రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రక్క ప్రతి నిరుపేదకు పక్కా గృహాలు ప్రభుత్వ స్థలాలు మంజూరు చేయాలనే మాట పబ్లిసిటీ తప్ప అది ఆచరణకు నోచుకోలేదని నిరుపేద కుటుంబాలు వాపోతున్నారు. పెద్దపల్లి రెవిన్యూ పొలంలో స్థానికంగా ఉన్నవారికి సెంటు స్థలం దొరకడం లేదని కొంతమంది బినామీ పేర్లతో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతాలు భూకబ్జాలు మితిమీరి పోతున్నాయని నిరుపేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు.

### స్పందించిన వీఆర్వో రేణుక

సోమవారం 870 సర్వే నెంబర్ పై ఫిర్యాదు రావడంతో ఆ స్థలాన్ని పరిశీలించారు రెవిన్యూ అధికారులు. అక్రమ కట్టడాలు జరిగేది వాస్తవమే అని అక్రమ నిర్మాణం చేసేవారు సిద్ధవటం మండల తాసిల్దార్ కార్యాలయానికి సంబంధిత పత్రాలు తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ స్థలంలో ఎటువంటి కట్టడాలు జరగకూడదని పత్రాలు సమర్పించాక పరిశీలించి ఆదేశాలు జారీ చేస్తామని వీఆర్వో రేణుక తెలియజేశారు.

# రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ భద్రతపై ప్రత్యేక దృష్టి అవసరం...!

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
## జిల్లా ఎస్పీ, జేసిలతో కలిసి కమలాపురంలో ఎన్నికల రిసెప్షన్ సెంటర్ ఏర్పాట్ల పరిశీలన
## పోలింగ్ మెటీరియల్ తరలింపు రోడ్ మ్యాప్ పై దిశా నిర్దేశం





కడప, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఓటింగ్ ప్రక్రియ ఎంత పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందో.. అంతే జాగ్రత్తగా.. బ్యాలెట్ యూనిట్లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం కమలాపురం పట్టణంలోని డా. బి.ఆర్ అంబెడ్కర్ గురుకుల పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రాన్ని, అసెంబ్లీ నియోజకవర్గ స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫార్మ్స్ భద్రపరిచడం కోసం.. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ జి.గణేష్ కుమార్, ఎన్నికల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. రోడ్ మ్యాప్, అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల ప్రక్రియలో ఓటింగ్ కార్యక్రమాన్ని ఎంత పకడ్బందీగా నిర్వహిస్తామో.. పోలింగ్ జరిగిన అనంతరం నియోజకవర్గ బ్యాలెట్ యూనిట్స్ ను కూడా అంతే భద్రంగా.. స్టాంగ్ రూమ్ కు చేర్చడం జరుగుతుందన్నారు. అందుకోసం కమలాపురంలోని డా.బి.ఆర్ అంబెడ్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్ ను అత్యంత భద్రత కల్పించే ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఆ మేరకు స్ట్రాంగ్ రూమ్ భద్రత పై రిటర్నింగ్ అధికారులు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ యూనిట్స్ తీసుకుని, కౌంటింగ్ జరిపే రోజు వరకూ ఏఏ పనులు చేపట్టాలి అనే అంశాలపై రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకొని, ట్రయల్ రన్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. రిసెప్షన్ కేంద్రం నుంచి స్ట్రాంగ్ రూమ్ వరకు.. అక్కడి నుంచి నియోజక వర్గం కౌంటింగ్ కేంద్రానికి, తదుపరి తిరిగి బ్యాలెట్ యూనిట్లను స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఎన్నికల ప్రక్రియోల్ భాగంగా, ఓటింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్ నిర్వహణపై.. మూడంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, రూట్ మ్యాప్ పై పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశామన్నారు. అందచేశారు. ఓటింగ్ పూర్తి అయిన తరువాత రూట్ వారీగా బస్సులు బయలు దేరే సమయం, చేరే సమయం, రిసెప్షన్ కేంద్రంలో అందచేత, అక్కడి నుంచి స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు చేపట్టవలసిన అన్ని భద్రతా ఏర్పాట్లపై సంబందిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో.. నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఏ.ఆర్.ఓ, కమలాపురం తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, పోలీస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.